# తల్లి లేకుంటేను తనువు లేదంటారు

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

ఎంతో ఆర్ద్ర రసం కలిగిన ఈ పాట శ్రీమతి సరస్వతి గారి తల్లిగారు, తను చనిపోయే ముందు రోజు సరస్వతి గారిని పక్కన కూర్చోబెట్టుకుని రాసుకోమన్న పాట ఇది. చిన్న వయసులోనే పరలోక ప్రాప్తి పొందిన ఆవిడ ఆత్మ సదా శాంతితో ఉండాలి అని కోరుకుంటూ

తల్లి లేకుంటేను తనువు లేదంటారు

జనని లోటును తీర్తువా దైవమా

తల్లి లేకుంటేను తనవూ లేదంటారు

కృష్ణా నదికి వెళ్ళీ

స్నానాలూ చేస్తుంటే

చేయెత్తి మా యమ్మ

పిలచి నట్టుంటాది

సందేహమిది యేలరా దైవమా

జననిలోటును తీర్తువా దైవమా

మేనత్తా కూతుర్లు వచ్చి

మా అత్తా యేదంటే

మారు మాటే లేకా

మనసు మూగయినాది

అది నాకు దుఖమ్ము రా దైవమా

జనని లోటును తీర్తువా దైవమా

మిత్రులందరూ చేరీ

మీ యమ్మా యేదంటే

బొమ్మ కన్నీరే దానికి

బదులు పలికేను

అన్యాయ మిదియేలరా దైవమా

జనని లోటును తీర్తువా దైవమా

ఆకలవుతుందమ్మా అన్నామే అంటేనూ

అయ్యోనాయన అనుచు ఆదరించే తల్లి

యిక నాకు దూరమ్ము రా దైవమా

జనని లోటును తీర్తువా దైవమా

కాసేపూ కూసేపూ

కాదూ యీ దుఖమ్ము

కడతేరు నందాకా

కలచి వేయును మనసు

అది నాకు దుఖమ్ము రా దైవమా

జనని లోటును తీర్తువా దైవమా

తల్లిలేకుంటేనూ తనవూ లేదంటారు